దివ్యాంగుల పట్టుదల, కృషిని చూసి స్ఫూర్తి పొందాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, నవంబర్ 21: దివ్యాంగుల పట్టుదల, కృషిని చూసి సవ్యాంగులు స్ఫూర్తి పొందాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన దివ్యాంగుల క్రీడాపోటీలను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ శాఖ ద్వారా పారా ఒలింపిక్ మాదిరి జిల్లాలో దివ్యాంగులకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామని విజేతలు, క్రీడల్లో పాల్గొన్న వారందరికీ డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లక్ష్మమ్మ, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, తాసీల్దార్ రమేశ్‌రెడ్డి, జిల్లా దివ్యాంగుల సంఘం సభ్యులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రదర్శనలు ఇస్తున్న దృశ్యం

సైన్స్ అంటే నిజం

సైన్స్ అంటే నిజం అని, గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులకు సరైన సైన్స్ కిట్లు లేకపోవడంతో సైన్స్ సబ్జెక్టులో వెనుకబడి పోతుంటారని, అందుకని వారిలోని సాంకేతిక నైపుణ్యాన్ని వెలికి తీసే విధంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్న పాఠశాలలకు సైన్స్ కిట్లు మంజూరు చేస్తున్నామని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. జిల్లా విద్యా శాఖఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సూర్యచంద్ర ప్యాలెస్ హైస్కూల్‌లో మూడు రోజులపాటు నిర్వహించనున్న 52వ రాష్ట్ర బాల వైజ్ఞానిక దర్శిని, ప్రేరణ అవార్డుల కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై డీఈవో గోవిందరాజులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్‌పై ఆసక్తి పెంచడానికి జిల్లా యంత్రాంగం నుంచి అన్ని పాఠశాలలకు సైన్స్ కిట్లు మంజూరు చేశామన్నారు. అనంతరం డీఈవో గోవిందరాజులు మాట్లాడుతూ జూనియర్ స్థాయిలో 6నుంచి 10వ తరగతి విద్యార్థులు, సీనియర్ స్థాయిలో ఇంటర్ విద్యార్థులకు సైన్స్ ప్రదర్శన పోటీలు

దివ్యాంగుల క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

నిర్వహిస్తారని తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పాల్గొనే ఈ పోటీల్లో మొద టిస్థానంలో నిలిచిన వారిని డిసెంబర్ మొదటి వారంలో జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలకు పంపిస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శలను కలెక్టర్, డీఈవోలు పరిశీలించి విద్యార్థులను అబినందించారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, ఎంఈవోలు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

రుణాలను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలి

ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొ రేషన్ల ద్వారా ఇప్పటికే మంజూరైన రుణాలను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ అయ్యేవి ధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. కలెక్ట రేట్‌లో జిల్లాస్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్సీ కార్పొ రేషన్ రుణాల గురించి మాట్లాడుతూ 2018-19లో స్వయం ఉపాధి కోసం ఎస్సీ శాఖ ద్వారా మంజూ రైన రుణాలను వేగంగా గ్రౌండింగ్ అయ్యేవి ధంగా చర్యలు తీసు కోవాలన్నారు. అదేవి ధంగా గిరిజనులకు సంబంధించి ట్రైకార్ రుణాలు, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మంజూ రైన రుణాలను కూడా వేగంగా గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రాధా న్యరంగాలకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. సమా వేశంలో డీఏవో గోవిందనాయక్, ఎస్సీ కార్పొ రేషన్ ఈడీ మల్లికార్జున, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిశోర్ పాండే, ఇండస్ట్రీస్ ప్రమో షన్ ఆఫీసర్ నగేశ్, బ్యాంకర్లు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ మంత్రి

బాధితుడిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

గోపాల్ పేట, నవంబర్ 21 : మండలంలోని పాటిగడ్డ తండాకు చెందిన తాజా మాజీ సర్పంచ్ పాత్లావత్ శంకర్ నాయక్ లివర్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ హైదరాబా ద్‌లోని మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గురువారం దవాఖానకు వెళ్లి చికిత్స పొందుతున్న శంకర్ నాయక్‌ను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని చెప్పి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

సమయపాలన పాటించని ఉపాధ్యాయులు

- మెమోలు జారీ చేసిన ఎంఈవో రాములు

తుపత్రాల పాఠశాలలో ప్రార్థన నిర్వహించుకుంటున్న విద్యార్థులు

అయిజ, నవంబర్ 21 : మున్సిపాలి టీలోని తుపత్రాల ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యా యులు సమయపాలన పాటించడంలేదు. ఉదయం 9:15 గంటలకు ప్రార్థన జరపాల్సి ఉండగా గురువారం ఉపా ధ్యా యులెవరు ప్రార్థనకు రాకపోవడంతో విద్యార్థు లే ప్రార్థన నిర్వహించుకుంటున్న దృశ్యాలను చూసిన తల్లిదండ్రులు అవాక్కయ్యారు. ఉపాధ్యా యులు ప్రార్థనకు గైర్హాజరైన విషయాన్ని సోషల్ మీడియాలో కొందరు యువకులు పోస్ట్ చేశారు. మూడు రోజులుగా విద్యార్థులే ప్రార్థన చేసుకుంటున్నారని తల్లిదండ్రులు ఆరో పించారు. పాఠశాలలో 1నుంచి 7 తరగతులు ఉండగా 127 మంది విద్యార్థులు ఉం డగా, ఇద్దరు ఉపా ధ్యా యులు విధులు నిర్వర్తిస్తున్నారు. ఒకరు హెచ్‌ఎంగా విధులు నిర్వర్తిస్తుండగా, మరొకరు ఉపాధ్యాయురాలు తరగతులు బోధిస్తున్నారు. సోషల్ మీడి యాలో ఉపాధ్యాయుల గైర్హాజరుపై వైరల్ కావడంతో ఎంఈవో రాములు వెంటనే స్పందించారు. ఇద్దరు ఉపాధ్యా యులపై ప్రాథమిక విచారణ చేపట్టి మెమోలు జారీ చేశారు.

డేటా ఎంట్రీలో పొరపాట్లకు తావివ్వొద్దు

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల, నవంబర్ 21 : సమగ్ర కుటుంబ సర్వే వివరాల డేటా ఎంట్రీ ప్రక్రియలో పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఆదేశించారు. కలెక్ట రేట్‌లో గురువారం మాస్టర్ ట్రైనర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్‌వైజర్లు, ఎన్యుమ రేటర్లు ఫీల్డ్ విజిట్ పూర్తి చేసిన వెంటనే వారి సమక్షంలోనే డేటా ఎంట్రీ ప్రారంభించాలన్నారు. మండల స్థాయిలో కంప్యూటర్లు, ల్యాప్‌ట్యా ప్‌లు, ఇతర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు సర్వే సాఫ్ట్ వేర్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్లు డేటా ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. సమావేశంలో జెడ్పీసీఈవో కాంతమ్మతో పాటు తాసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మిరప పంటను రక్షించుకోవాలి

అధిక దిగుబడి సాధించిన రైతును సన్మానిస్తున్న యూపీఎల్ ప్రతినిధులు

అయిజ, నవంబర్ 21 : ప్రస్తుతం చలి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా చలిని తట్టుకు నేలా మిరప పంటను రక్షించుకోవాల్సిన బాధ్యత రైతులకు ఉందని యూపీఎల్ రాష్ట్ర మార్కెటింగ్ ప్రతినిధి హరికృష్ణారావు సూ చించారు. గురువారం అయిజ పట్టణంలోని వెంక టేశ్వర ఫంక్షన్ హాల్‌లో యూపీఎల్ ట్రిడియం విశ్వాస యాత్ర కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం మిరప పంటలో కొమ్మ ఎండు, కాయకుళ్లు, ఆకుమచ్చ, బూడిద తెగుళ్లు ఎక్కువగా ఆశిస్తున్నాయన్నారు. తెగుళ్ల నివారణ కోసం యూపీఎల్ కంపెనీ నూతనంగా తయారు చేసిన నూతన ఉత్పాదన ట్రిడియం అనే రసాయనిక మందు ఎకరానికి 800 గ్రాముల చొ ప్పున పిచికారీ చేస్తే తెగుళ్ల నుంచి పంటను రక్షిం చుకోవచ్చని వివరించారు. అనంతరం మిరప పంట అధికదిగుబడి సాధించిన రైతులను సన్మానించారు. కార్యక్రమంలో బిజినెస్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి, ఏఎ స్‌ఎం శ్రీనివాసులు, డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

వనపర్తి టౌన్/ఖిల్లా ఘణపురం, నవంబర్ 21: ధాన్యం కొను గోలు కేంద్రాల ద్వారా సేకరించిన వరిధాన్యాన్ని ఎప్ప టికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు కొను గోలు కేంద్రాల నిర్వా హకులకు ఆదేశించారు. గురువారం వనపర్తి మండలంలోని అంకూరు, ఖిల్లా ఘణపురం మండలంలోని షాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రాలను ఆయన పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నాణ్యా మైన ధాన్యం అందించాల్సి ఉంటుందని అందువల్ల నిబం ధనల ప్రకారం వరిధాన్యం తేమ, తాలు , చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు.

పెండింగ్ సీఎంఆర్ ధాన్యాన్ని గడువులోగా అప్పగించాలి

వనపర్తి టౌన్, నవంబర్ 21: ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)కు ఇవ్వాల్సిన పెండింగ్ సీఎంఆర్ ధాన్యాన్ని రైస్ మిల్లర్లు నిర్దేశిత గడువులోగా అప్పగించాలని అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ చాంబర్‌లో రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇవ్వాల్సిన పెండింగ్ సీఎంఆర్ ధాన్యాన్ని రైస్ మిల్లర్లు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని చెప్పారు. ప్రస్తుతం వరిధాన్యం కొనుగోలు జరుగుతున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు చేరిన అనంతరం ఆన్‌లోడ్ చేసుకునే విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ధాన్యాన్ని ఆన్‌లోడ్ చేసుకున్న తర్వాత రశీదును వెంటనే ఫొటో తీసి పీపీసీ ఇన్‌చార్జికి వాట్సాప్ చే యాలని సూచించారు. ఈప్రక్రియ పూర్తయితేనే రైతులకు సకాలంలో నగదు ఖాతాల్లో పడుతుందన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లయి అధికారి కాశీ విశ్వనాథ్, సివిల్ సప్లయి డీఎం రమేశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ దమనకాండను ఖండించాలి

అమరచింత, నవంబర్ 21: కొడంగల్ నియోజకవర్గంలో రైతులపై జరుగుతున్న ప్రభుత్వ దమనకాండను ప్రతిఒక్కరూ ఖండించాలని సీపీఎం జిల్లా నాయకులు గోపి, ఆజయ్, రమేశ్ పేర్కొన్నారు. కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో రైతుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ వారిని పరామర్శించేందుకు గురువారం సీపీఎం నేతలు చలో లగచర్లకు పిలుపునిచ్చారు. ఈ నేప థ్యంలో అమరచింత పోలీసులు సీపీఎం నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి, అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈసందర్భంగా సీపీఎం నేతలు విలేకరులతో మాట్లాడుతూ ఫార్మాసి టీకి భూసేకరణ పేరుతో ఎలాంటి బందోబస్తు లేకుండా వెళ్లిన కలెక్టర్‌పై ఆవేశంతో కొంతమంది రైతులు దాడికి దిగారని, దానిని సాకుగా చూపిస్తూ రేవం త్‌రెడ్డి ప్రభుత్వం అమాయకు లైన రైతులపై కేసులు పెట్టి అర్ధరాత్రి ఇండ్లపై దాడులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తి వేయాలని అందుకు ప్రజా సంఘాలన్నీ ఏకతాటిపై నిలిచి రైతులకు మద్దతు తెలపాలని సీపీఎం నాయకులు కోరారు.

కంటైనర్‌ను ఢీకొన్న ట్రావెల్ బస్సు

- తృటిలో తప్పించుకున్న 30 మంది ప్రయాణికులు

మానవపాడు, నవంబర్ 21 : ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సులో ప్రయా ణిస్తున్న ప్రయాణికులందరూ గాఢనిద్రలో ఉండగా గురువారం తెల్లవారు జామున బస్సు కంటైనర్‌ను ఢీకొ ట్టిన ఘటన మానవపాడు మండలం జల్లాపురం వద్ద చోటుచేసుకున్నది. ఎస్సై చంద్రకాంత్ కథనం ప్రకారం మార్నింగ్ స్టార్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు (ఏపీ02టీఈ5391) మంచిర్యాల నుంచి బెంగు ళూరుకు 30మంది ప్రయా ణికులతో వెళ్తున్నది. అదే దారిలో జాతీయ రహదారిపై కంటైనర్(హెచ్ 55ఎక్యూ 7362) కర్నూల్ వైపు వెళ్తుంది. వెనుకాల వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్ బత్తుల రమేశ్ అతివేగంగా, అజా గ్రత్తగా బస్సును నడుపుతూ ముందు వెళ్తున్న కంటైనర్‌ను బలంగా ఢీ కొట్టడంతో కంటైనర్ రోడ్డుపై బోల్తా పడింది. బస్సు మాత్రం 150 మీటర్ల వరకు రోడ్డుపైనే దూసుకుపో యింది. దీంతో గాఢ నిద్రలో ఉన్న ప్రయా ణికులంతా గట్టిగా కేకలువేస్తూ భయాం దోళనకు గురయ్యారు. హైదరాబాద్‌కు చెందిన షేక్ అహ్మద్‌కు గాయాలుకాగా మిగతా ప్రయా ణికులందరూ సుర క్షితంగా బయట పడ్డారు. ఈ ఘటనలో బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెల్లడించారు.

పొలం తగాదాలో సొంత తమ్ముడినే కడతేర్చిన అన్న

- వివరాలు వెల్లడించిన సీఐ టంగుటూరి శ్రీను

గద్వాల అర్బన్, నవంబర్ 21 : పొలం తగాదా విషయం లో సొంత తమ్ముడిపై అన్న, అన్న కుమారులు దాడి చేసి కడ తేర్చిన ఘటన గట్టు మండలంలో జరి గిన ఘటన విదితమే. అందుకు సంబంధించిన పూర్తి వివరాలను గురువారం గద్వాల సర్కిల్ సీఐ టంగు టూరి సీఐ శ్రీను వెల్లడించారు. ఈనెల 15న గట్టు మండలం పరిధిలోని అరగిద్ద గ్రామ శివారు ప్రాంతంలోని సర్వే నం 66,67 భూమిలో మృతుడు దళిత నల్లన్న(58) అతని కుమారుడు సంజీవులు పొలం పనులు చేస్తుండగా వారి పాలివారైన నల్లన్న అన్న బెండల్ కుంటెన్న అతని కుమారులు బెండల్ హుస్సేన్, బెండల్ తిమ్మప్ప వారికి సంబం ధించిన గొర్రెలను నల్లన్న పత్తి చేనులో మేపుతున్నారు. పత్తిచేనులో ఇంకా పత్తి ఉంది కదా.. అన్ని నల్లన్న వారిని ప్రశ్నించగా.. ఇరువురి మధ్య ఘర్షణ చోటు చేసుకున్నది. గతంలో కూడా పాత గొడవలు దృష్టిలో ఉంచుకొని ప్రతి పనికి అడ్డం వస్తున్నాడని గ్రహించిన కుంటెన్న వర్గం వారు ఎలగైనా నల్లన్నను హతమర్చాలని నిర్ణయించుకొని నల్లన్న అతని కుమారుడు సంజీవులపై దాడి చేసి కర్రలు, రాళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. ఈ క్రమంలో సంజీవులు వారి నుంచి తప్పిం చుకొని పారి పోయాడు. అనంతరం స్థానికులు స్పందించి నల్లన్న భార్య లక్ష్మి సమాచారం అందించి చికిత్సకోసం గద్వాల ప్రభుత్వ దవాఖానకు తరలించగా వైద్యులు పరి క్షించి మెరు గైన చికిత్స కోసం కర్నూల్‌కు వెళ్లాలని సూచించారు. ఈ క్రమంలో మృతుడు నల్లన్న భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం కర్నూల్‌లో చికిత్స పొందుతూ నల్లన్న 18వ తేదీన మృతి చెందగా.. కేసులో సెక్షన్లు మారుస్తు మర్డర్ కేసుగా అటాచ్ చేసినట్లు తెలిపారు. నల్లన్న మృతి చెందిన విషయం తెలుసుకున్న కుంటెన్న వర్గం వారు ఊరి నుంచి పారి పోయారు. ఎస్పీ తోట శ్రీనివాసరావు ఆదేశాల మేరకు డీఎస్పీ సత్యనారాయణ పర్యవేక్షణలో సీఐ శ్రీను, గట్టు ఎస్సై మల్లేశ్ వారి సిబ్బందితో సాంకేతిక నైపుణ్యం ఆధారంగా 20వ తేదీన మల్దకల్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ దగ్గర పట్టుకొని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఏ1 బెండల్ హుస్సేన్, ఏ2 బెండల్ చిన్న తిమ్మప్ప, ఏ3 బెండల్ కుంటెన్న వారితో పాటు కర్రను స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరుపర్చగా రిమాండ్‌కు తరలించాలని న్యాయమూర్తి ఆదేశించడంతో రిమాండ్‌కు తరలించనున్నట్లు సీఐ వివరించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఇద్దరి జైలు శిక్ష

అమరచింత/మదనాపురం నవంబర్ 21: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తులను కోర్టులో హాజరుపర్చగా మూడు రోజులు జైలుశిక్ష విధించినట్లు అమరచింత ఎస్సై సురేశ్, మదనాపురం ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. వారి కథనం ప్రకారం అమరచింత మండలపరిధిలో నందిమల్ల శివారులోని ప్రధానరహదారిపై డ్రంకెన్ డ్రైవ్ నిర్వ హించగా మదానపురం మండలం తీర్నాపల్లికి చెందిన ఖాదర్ అతిగా మద్యం తాగి బైక్ నడుపుతూ పట్టుబడడంతో కేసు నమోదు చేసి గురువారం ఆత్మకూర్ మున్సిఫ్ కోర్టులో హాజరు పర్చినట్లు తెలిపారు. జడ్జి జానకి మూడురోజుల జైలు శిక్ష విధించడంతో రిమాం డ్‌కు తరలించినట్టుగా ఎస్సై సురేశ్ తెలిపారు. అలాగే మదనాపురం మండలకేంద్రంలో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించగా పాన్‌గల్ మండల కేంద్రానికి చెందిన ఎండీ. అన్వర్ అతిగా మద్యం తాగి పట్టుబడడంతో గురువారం వనపర్తి అదనపు జేఎఫ్‌సీఎం కోర్టులో హాజరు పర్చగా జడ్జి జానకి మూడు రో జుల సాధారణ జైలుశిక్ష విధించడంతో మహబూ బ్‌నగర్ జైలుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుం టామని ఎస్సైలు హెచ్చరించారు

మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

మహిళా సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాల చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

మదనాపురం, నవంబర్ 21 : మహి ళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ, కల్యా ణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా ఎమ్మెల్యే హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రశాంత్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఆత్మ కూరు, నవంబర్ 21: మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆత్మకూరులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతి థిగా పాల్గొన్నారు. పట్టణంలోని పర మేశ్వర స్వామి చెరువుకట్ట దిగువన ఉన్న చేపల మార్కెట్ వద్ద ముదిరాజ్ సంఘం జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు మండలం వ్యా ప్తంగా ఉన్నటువంటి ముదిరాజ్ సంఘం ప్రతిని ధులు పట్టణ పుర వీధుల గుండా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మత్స్య కార సంఘం అధ్య క్షుడు అశ్విన్‌కుమార్ వివిధ గ్రామాల మత్స్యకార సహకార సంఘాల ప్రతిని ధులు ఎమ్మెల్యేను సన్మానించారు. తదనంతరం మండలంలోని కత్తెపల్లిలో జరిగి ధ్వజస్తంభ ప్రతి ష్టాపన మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అంతకుముందు బాలకిష్టాపూర్ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన నూతన ధ్వజస్తం భాన్ని దర్శిం చుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవి ధంగా వీరరాఘవ పూర్, ఆరెపల్లి, రేచింతల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో మొగిళి గంగాధ ర్‌గౌడ్, రహమతుల్లా, పరమేశ్, శ్రీనివాసులు, తులసిరాజ్, షబ్బీర్, వెంకటన్న, గణేశ్, మణివర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, నవంబర్ 21 : మత్స్యకారుల అభివృద్ధికి ప్రభు త్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కృష్ణమో హన్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని తెలుగుపేట శివాలయంలో గద్వాల మత్స్యకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ మత్స్యకారుల ది నోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని తెలుగు ముదిరాజ్ జెం డావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడా రు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్లు దౌలు, శ్రీనివాసులు, నరహరి గౌడ్‌నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, గోవింద్, దౌలన్న, కుర్మన్న, రిజ్వాన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

అంబాభవానీ రథం వద్ద ఎమ్మెల్యే బండ్ల

గట్టు, నవంబర్ 21 : గట్టులో అంబాభవానీ రథోత్సవాన్ని బుధవారం అర్ధరాత్రి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అంబా భవాని అమ్మవార్లను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్‌రెడ్డి బుధవారం రాత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్వ హన్మంతు, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, మాజీ ఎంపీపీ విజ య్‌కుమార్, నాయకులు రామకృష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు. బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి చైర్మన్ గొంగ్లళ్ల రంజిత్‌కుమార్, మాజీ సర్పంచ్ ధనలక్ష్మి, మాజీ ఎంపీటీసీ కృష్ణ కూడా అమ్మవార్లను దర్శించుకున్నారు.

చట్టాలపై అవగాహన

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జడ్జి రజిని

వనపర్తి టౌన్, నవంబర్ 21: వనపర్తి జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి రజిని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు, వికలాంగులు, మహి ళలకు , వరద బాధితులు, రూ.3లక్షల లోపు ఆదాయం కలిగిన వారికి ఉచితంగా న్యాయ సాయం అందుతుందని ఆమె తెలిపారు. త్వరితగతిన న్యాయం జరిగేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు ఫోన్ చేసి పొందవచ్చన్నారు. అదేవి ధంగా గృహహింస , మహిళా చట్టాలు, బాల బాలికలను పనిలో పెట్టుకుంటే తదితర చట్టాలపై అవగా హన కల్పించారు. కార్యక్రమంలో లీగల్ కౌన్సిల్ సభ్యులు డి.కృష్ణయ్య, సఖి కేంద్రం నిర్వాహకులు కవిత, హెచ్‌ఎం ఆనంద్‌బాబు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

అలంపూర్‌లో న్యాయవాదుల విధుల బహిష్కరణ

అలంపూర్ కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

అలం పూర్ చౌరస్తా, నవంబర్ 21: తమిళనాడు రాష్ట్రంలో హూసురు పట్టణంలో న్యాయవాదిపై దాడికి నిరసనగా అలంపూర్ న్యాయవాదులు రెండు రోజులు కోర్టు విధులకు హాజరు కావద్దని నిర్ణయించినట్లు అలంపూర్ న్యాయవాదుల సంఘం అధ్య క్షుడు సురేశ్‌కుమార్ తెలిపారు. గురువారం అలంపూర్ కోర్టులో న్యాయవాదుల అత్యవసర సమావేశం నిర్వహించి దాడికి నిరసనగా రెండు రోజుల పాటు కోర్టు కార్యకలాపాలకు దూరంగా ఉండాలని న్యాయవాదులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశామని అన్నారు. తీర్మాన పత్రాన్ని అలం పూర్ జడ్జి మిథున్ తేజకు అందజేసి న్యాయవాదులందరూ కోర్టు ఎదుట న్యాయవాదులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి ఆంజనేయులు, కోశా ధికారి గువ్వల శ్రీనివాసులు, న్యాయవాదులు నారాయణ రెడ్డి, తిమ్మారెడ్డి, నాగరాజు యాదవ్, శ్రీధర్‌రెడ్డి, గజేం ద్రుడు, వెంకట్రా ముడు, రాజేశ్వరి, మధు పాల్గొన్నారు.

నాపై వార్త రాస్తావా..? అంతు చూస్తా..

- జర్నలిస్ట్‌కు ఇసుక మాఫియా బెదిరింపులు

గద్వాల అర్బన్, నవంబర్ 21 : జిల్లాలో రోజురోజుకు ఇసుక మాఫియా అడ్డు అదుపు లేకుండా ఆక్రమాలకు పాల్పడుతున్నది. ఈ క్రమంలో గురువారం ఓ పత్రికలో ఇసుకకు సంబంధించి వార్త రావడంతో ఇసుక మాఫియాకు చెందిన ఒక వ్యక్తి తనపై వార్త రాస్తావా...నీ అంతు చూస్తా.. అంటూ వార్త రాసిన విలేకరిని ఫోన్‌లో బెదిరించారు. ఇష్టం వచ్చినట్లు దుర్భాషలడుతూ చంపుతానని బెదిరింపులకు పాల్పడాడు. దీనిపై జర్నలిస్ట్ సంఘాలు భగ్గుమన్నాయి. దీంతో సీఐ శ్రీనును జర్నలిస్టు సంఘాలు కలిసి వార్త రాసిన జర్నలిస్ట్‌పై బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై తక్షణమే చర్య లు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు ఫిర్యాదు మేరకు బెదిరింపులకు పాల్పడిన మహేందర్ గౌడ్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి

గట్టు, నవంబర్ 21 : ఎరు వులను ఎమ్మార్పీ ధరలకే విక్ర యించాలని ఏవో హన్మంతురెడ్డి స్పష్టం చేశారు. స్థానిక రైతువేదికలో ఎరువుల డీలర్లతో ఆయన ప్రత్యేక సమా వేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ అనేక కారణాల కార ణంగా డీఏపీకి కొరత ఏర్పడిందన్నారు. దీని దృష్ట్యా డీలర్లు డీఏపీ నిల్వలను అందు బాటులో ఉంచుకోవాలన్నారు. డీఏపీ కొరతను అధిగమించ డానికి ప్రత్యామ్నాయంగా నానో డీఏపీ, సూటీ కాంప్లెక్స్ ఎరు వులపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణాలు కాపాడొచ్చు

ఆత్మకూరు, నవంబర్ 21: ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని రక్తదానంతో మరొక్కరి ప్రాణాలు కాపాడొచ్చని సత్యసాయి సేవాసమితి కన్వీనర్ ఎల్కూరి వేణుగోపాల్ శెట్టి అన్నారు. భగవాన్ సత్యసాయి జన్మదిన వేడుకల్లో భాగంగా గురువారం స్థానిక సత్యసాయి మందిరంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23న సత్యసాయి జన్మదిన వేడుకల్లో భాగంగా వారం రోజులుగా రోజుకో సేవాకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం వీకేపేటి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం షిరిడి సాయిబాబా మందిరంలో జన్మదిన వేడుకలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రతి మురికివాడల్లో ఉచిత వైద్య పరీక్షలు

అయిజ, నవంబర్ 21 : ప్రతి మురికి వాడలు, మారుమూల గ్రామాల్లోని ప్రజలకు గుడ్‌లైఫ్ మినిస్ట్రీస్ సహకారంతో చైతన్య రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు గుడ్‌లైఫ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు శ్యాంగుంటి అన్నారు. గురువారం అయిజ పట్టణంలోని ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరాల్లో మహిళలకు అనుభవజ్ఞులైన గైనకాలజిస్ట్‌తో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. కంటి పరీక్షలు నిర్వహించి కండ్లద్దాలు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు రాజేశ్వరి, శ్వేత, అంజిరెడ్డి, పవన్, ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా పాలన

గద్వాల అర్బన్, నవంబర్ 21 : తెలంగాణ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతూ పాలన అందిస్తోందని సంగీత నాటక అకాడమీ చైర్మన్ అలేఖ్య పుంజాల,అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జెడ్పీ సీఈవో కాంతమ్మ, ప్రభుత్వ అధికారులతో పాటు రాజ కీయ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, నవంబర్ 21: వనపర్తి, జోగుళాంబ గద్వాల జిల్లాల్లో ఆయా మండల కేంద్రాల్లో మత్స్యకారుల దినోత్సవాన్ని గురువారం ముదిరాజ్ సంఘం నేతలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గంగపుత్రులు సంఘం నాయకులతో కలిసి ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. ఆయా మండల కేంద్రాల్లో భీష్ముని చిత్ర ప టానికి ముదిరాజులు పూలమాలలు వేసి ఒకరి నొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని పలు వురు కోరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలోని మత్స్యకారులను ప్రభుత్వం ఆదు కోవాలని వారిని బీసీ-ఏ జాబితాలోకి చేర్చాలని, జనాభా ప్రకారం చట్ట సభల్లో ప్రాతినిద్యం కల్పించాలని కోరారు.